క్లుప్తంగా

ఆలయ కమిటీ చైర్మన్‌గా మహేందర్‌రెడ్డి


మహేందర్‌రెడ్డి

మునగాల : మండలంలోని మాధవరం గ్రామంలో గల శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌గా ఎలక మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా మిరియాల సైదులును గ్రామపెద్దల సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా కుంభం లింగమ్మ, వల్దాసు పుల్లమ్మ, గంధం నాగరాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానన్నారు.

మసీద్ నూతన కమిటీ ఎన్నిక


నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

మునగాల : మండలంలోని జగన్నాథపురంలో ఆదివారం మసీద్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా షేక్ సైదాసాహెబ్, ఉపాధ్యక్షుడిగా షేక్ మీరా, కోశాధికారిగా షేక్ ఖాదర్, సభ్యులుగా షేక్ సయ్యద్ జానీ, షేక్ జాన్, షేక్ సైదా, లతి మొగల్‌సాహెబ్, నాగుల్‌మీరా, ఫాషా, షేక్ ఖాసీం, నబిసాహెబ్, టైలర్ రంజాన్, ఆటో రంజాన్‌లను ఎన్నుకున్నారు.

శ్రీకోదండరామస్వామి ఆలయానికి రూ. లక్ష విరాళం


ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న రామమూర్తి

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి బాలాజీనగర్‌కు చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు కీసర రామమూర్తి, విజయలక్ష్మి దంపతులు తన తల్లిదండ్రులు బుచ్చయ్య, తిరుపతమ్మల జ్ఞాపకార్థం ఆదివారం రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బి.వెంకటరత్నం, చెన్నూరు బాబు, కొండా వెంకన్న, అప్పారావు, దయాకర్, మహేష్ పాల్గొన్నారు.

'మైహోం' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మేళ్లచెరువు : మండలంలోని వేపలమాధవరంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఆదివారం స్థానిక మైహోం సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ యూనిట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఖమ్మంలోని సంకల్ప ఆస్పత్రికి చెందిన డాక్టర్లు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్నాథరావు, ఏజీఎం శ్రీనివాస్, రత్నం, బాలరాజు, కొండల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న లింగరాజు

మునగాల : మండల కేంద్రంలోని గణపవరం క్రాస్ రోడ్డులో గల అండర్‌పాస్ బ్రిడ్జి వద్ద ఆదివారం మాధవరం గ్రామానికి చెందిన చిటికెల లింగరాజు తన మాతృమూర్తి చిటికెల మల్లమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

కోదాడ : పట్టణానికి చెందిన మినీ లారీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు షేక్.ఖాసీం పక్షవాతంతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యాడు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడు. దీంతో ఖాసీం కుటుంబానికి మినీ లారీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్.నయీం ఆధ్వర్యంలో ఆదివారం రూ.8 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రఫీ, మదార్‌సాహెబ్, అబ్బు, అరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి: వేసవిలో దాహార్తి తీర్చడానికి రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ మాజీ చైర్మన్ బీరవోలు సోమిరెడ్డి కోరారు. ఆదివారం అడివెంల క్రాస్‌రోడ్డులో రేఖ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖతో కలిసి చలివేంద్రం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడ్డి పద్మ, బోయపల్లి రవి, నిమ్మనగోటి మల్సూరు, జక్కి జనార్దన్, హర్షవర్ధన్, కోళ్ల శ్రీను, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు రూ.6.42 కోట్ల నిధులు

- లింకు రోడ్లను బీటీగా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళిక
- అధ్వానంగా మారిన రహదారులకు మరమ్మతులు
- అంతర్గంగ వాగుపై బ్రిడ్జి నిర్మాణం
- తీరనున్న ప్రజల కష్టాలు


రూ.50 లక్షల నిధులతో బీటీగా మార్చనున్న గణపవరం రోడ్డు

కోదాడరూరల్ : కోదాడ మండలంలో పలు లింకు రోడ్లకు మహర్దశ పట్టుకుంది. డొంక దారులను బీటీగా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. దీంతో ఎన్నో ఏళ్లుగా వేచి చూస్తున్న ఆయా గ్రామాల ప్రజల కోరిక తీరనుంది. ఈ రోడ్ల నిర్మాణానికి ఇప్పటికే ప్రభుత్వం రూ.6.42 కోట్ల నిధులు కూడా మంజూరు చేసింది. ఈ రోడ్ల నిర్మాణం పూర్తయితే పలు గ్రామాల మధ్య దూరభారం తగ్గనుంది.

బీటీగా మారే రోడ్లు ఇవే..

మండలంలో నాలుగు గ్రామాల మధ్య బీటీ రోడ్ల నిర్మాణానికి మొత్తం రూ.2.70 కోట్ల నిధులు మంజూరయ్యాయి. వీటిలో కోదాడ- మేళ్లచెరువు ప్రధాన రహదారి నుంచి గణపవరం గుడి వద్దకు నూతన రోడ్డు నిర్మాణానికి రూ.84లక్షల నిధులు మంజూరయ్యాయి, కాపుగల్లు రోడ్డు నుంచి గుడిబండ గ్రామంలోకి వెళ్లే రోడ్డు నిర్మాణానికి రూ.70లక్షల నిధులు, చిమిర్యాల నుంచి కొత్తగూడెంకు రూ.49 లక్షలు, కొమరబండ నుంచి సింగారం రోడ్డుకు రూ.66 లక్షల నిధులు మంజూరయ్యాయి.

రూ.2.22 కోట్లతో మరమ్మతులు..

అదేవిధంగా పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు ఇబ్బంది ఉన్న మరో నాలుగు రోడ్ల మరమ్మతులకు కూడా ప్రభుత్వం నుంచి రూ.2.22 కోట్ల నిధులు మంజూరయ్యాయి. తమ్మర నుంచి బండపాలెంకు రూ.కోటి, గణపవరం రోడ్డుకు రూ.50 లక్షలు, కూచిపూడితండా రోడ్డుకు రూ.20 లక్షలు, చిమిర్యాల నుంచి మంగళితండా రోడ్డు మరమ్మతులకు రూ.52 లక్షల నిధులు మంజూరయ్యాయి.

రైతులకు ఎంతో మేలు..

అలాగే పలు గ్రామాల రైతులకు ఇబ్బంది లేకుండా కాపుగల్లు సబ్‌స్టేషన్ రోడ్డు నుంచి గణపవరంనకు వెళ్లే డొంక రోడ్డులో ఉన్న అంతర్గంగ వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించేందుకు రూ.1.50 కోటి నిధులు మంజూరయ్యాయి. ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయితే కాపుగల్లు, గణపవరం, తొగర్రాయి, కూచిపూడి గ్రామాల రైతులకు ఎంతో మేలు జరగనుంది. రైతులకు దూరభారం తగ్గడంతో పాటు వ్యవసాయ పనులకు ఇబ్బంది లేకుండా అవుతుంది.

తప్పనున్న తిప్పలు



గణపవరం గుడి వద్ద నుంచి రోడ్డుకు, పాత రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. ఈ రోడ్లు పూర్తయితే ప్రజలకు ఇబ్బందులు తప్పనున్నాయి. ఇక వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జితో రైతులకు మేలు జరగనుంది. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్‌కు రుణపడి ఉంటాం.

– ఇర్ల సీతారాంరెడ్డి, గణపవరం

ఉత్తమ్ దంపతుల కృషితోనే నిధులు



కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషితోనే మండలంలోని రోడ్లు, బ్రిడ్జి నిర్మాణ పనులకు ఆరున్నర కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ పనులు పూర్తయితే రహదారి సమస్యలు దాదాపుగా తీరినట్లే. గణపవరం నుంచి కూచిపూడి, తొగర్రాయి నుంచి గుడిబండ లింకు రోడ్డు పూర్తయితే ఇబ్బందులు తొలుగుతాయి.

– మండలపు కృష్ణకుమారిశేషు, జెడ్పీటీసీ, కోదాడ

ఎన్నికలు ముగిశాక పనులు ప్రారంభిస్తాం



కోదాడ మండలంలో రోడ్ల నిర్మాణానికి, పలు రహదారుల మరమ్మతులకు, బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత టెండర్లు వేసి పనులు ప్రారంభిస్తాం.

– రాము, పంచాయతీరాజ్ ఏఈ, కోదాడ

కేటీఆర్.. భాష మార్చుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న ధనుంజయనాయుడు

నేరేడుచర్ల : మాజీ మంత్రి కేటీఆర్ తన భాషను మార్చుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు అన్నారు. ఆదివారం నేరేడుచర్లలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేటీఆర్ అధికారం కోల్పోయిన బాధలో రాష్ట్ర ముఖ్యమంత్రిని గుంపు మేస్త్రి అని, ప్రధాన మంత్రిని తాపీ మేస్త్రి అని సంబోధించడం ఆయన అవివేకమన్నారు. ఒక్కసారి ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన నోరు అదుపులో లేకుండా మాట్లాడటం తగదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మండల, పట్టణ పార్టీ కార్యదర్శులు సింహాద్రి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మి, వెంకట్ తదితరులు ఉన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు


బరాఖత్‌గూడెంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఓరుగంటి రవి, ముస్లింలు

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఓరుగంటి రవి ఆదివారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మతసామరస్యానికి ఇఫ్తార్ విందు ప్రతీక అని, ప్రతియేటా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్ ఇమామ్‌వలీ, షేక్ యూసుఫ్‌పాషా, షేక్ జానీ, రషీద్, షేక్ షరీఫ్, షేక్ షఫీవలీ, అల్లాభక్షు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శన


సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

కోదాడ : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ కోరారు. ఆదివారం కోదాడ పట్టణంలోని జయ పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం చిలువేరు వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రహదారులపై ధాన్యం.. రాకపోకలకు కష్టం


మోతె మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్డులో ధాన్యం ఆరబోసిన రైతు

మోతె : యాసంగి వరి కోతలు ప్రారంభమయ్యాయి. దీంతో రైతులకు కల్లాల కష్టాలు మొదలయ్యాయి. ధాన్యం ఆరబోతకు రైతులు తిప్పలు పడుతున్నారు. కల్లాలు నిర్మించుకోకపోవడంతో మండలంలోని పలు గ్రామాల్లో రహదారులపైనే రైతులు ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. మండల కేంద్రంలో ఖమ్మం వైపు వెళ్లే జాతీయ రహదారికి ఇరుపక్కల గల నర్సింహులగూడెం, రాఘవాపురం ఎక్స్‌రోడ్డు, కేశవపురం, హుస్సేన్‌బాద్ గ్రామాలకు వెళ్లే సర్వీస్ రోడ్లపై రైతులు ధాన్యం ఆరపోశారు. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని వాహనదారులు, బాటసారులు అంటున్నారు. రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోయకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు. స

తిర్పయ్య మృతి బాధాకరం


తిర్పయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మునగాల : మండలంలోని తాడువాయిలో సీపీఎం సీనియర్ నాయకుడు జిల్లేపల్లి తిర్పయ్య (60) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సీపీఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి జిల్లేపల్లి శ్రీనివాస్, నాయకులు కోట లడ్డు, మాతంగి పుల్లయ్య, కొలిశెట్టి నాగయ్య, మాతంగి వెంకన్న, జిల్లేపల్లి సైదమ్మ, బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ కార్యదర్శి మాలోతు లక్యా, వైస్ ఎంపీపీ బుచ్చిపాపయ్య ఉన్నారు.

రంజాన్ మాసం పవిత్రమైనది


వజూఖానా ప్రారంభిస్తున్న ముస్లిం మత గురువు అత్తర్ మౌలానా

చివ్వెంల(సూర్యాపేట): ముస్లింలకు రంజాన్ పవిత్రమైన పండుగ అని మత గురువు అత్తర్ మౌలానా అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దురాజ్‌పల్లి గ్రామానికి చెందిన వార్డు కౌన్సిలర్ షేక్ భాషా తనయుడు ఆసిఫ్ తన సొంత నిధులు రూ.3లక్షల వ్యయంతో స్థానిక మసీద్‌లో చేపట్టిన వజూఖానాను ప్రారంభించారు. కార్యక్రమంలో ఖలీల్ సాహెబ్, గయాజ్ సాబ్, భాషా, సైదా, నాగులు, పఠాన్, అజ్గర్, సైది, యూసుఫ్, మహిమూద్, షరీఫ్, ఇమాం సాబ్, ఖమర్ పాష, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నాగారం: మండలంలోని ఈటూరు గ్రామ సమీపంలో ఉన్న బిక్కేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ వెంకట్‌రెడ్డి ఆదివారం తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రామాలయ నిర్మాణానికి సహకారం

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని సీతారాంపురం కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి ఎంపీటీసీ ఊరుకొండ జానకమ్మరాధాకృష్ణ రూ.20,116లు విరాళాన్ని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గుమ్మిరెడ్డి భిక్షంరెడ్డి, బంటు రాములు, చామకూరి మల్లయ్య, రహిమాన్, బంటు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


రూ.51,116 విరాళం అందజేత

మద్దిరాల: మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో నిర్వహించనున్న బొడ్రాయి ప్రతిష్ఠాపనకు గ్రామానికి చెందిన అండెం యాదగిరి, పద్మ దంపతులు ఆదివారం రూ.51,116 విరాళాన్ని ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ముక్కాల అవిలమల్లు, మద్దెల భిక్షపతి, వల్లపు నర్సయ్య, పులుగుజ్జ మహేందర్, మద్దెల మధు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

నాగారం: మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా చిప్పపల్లి సుమన్, చిప్పపల్లి అంజిలకు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మంగదుడ్ల దశరథ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

కోటమ్మకు నివాళి


కోటమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కోదాడరూరల్ : కోదాడ మండలంలోని తొగర్రాయికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కన్నెబోయిన ఉపేందర్ తల్లి కోటమ్మ(52) శనివారం రాత్రి వడదెబ్బతో మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని ఆదివారం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కన్నెబోయిన వెంకన్న, లిక్కి వెంకటయ్య, వేనేపల్లి నర్సింహారావు, అంజయ్య, చిన్న వేలాద్రి, కాసాని పుల్ల య్య, రామారావు, కిషోర్, ఏడుకొండలు, సింగరయ్య, భిక్షం, వసంత్ తదితరులు ఉన్నారు.

గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం


మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణానాయక్

గరిడేపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణానాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం గరిడేపల్లి మండలంలోని గారకుంట తండాలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడాదరు. రానున్న కొద్ది రోజుల్లోనే బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని దీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వారం సహకార సంఘం చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, సీనియర్ నాయకులు కీత రామారావు, బుల్లెట్ వెంకటేశ్వర్లు, మాశెట్టి శ్రీహరి, పీఏసీఎస్ డైరెక్టర్ హేమ్లానాయక్, షాంపూనాయక్, బాలునాయక్, నరేందర్, రవీందర్, లకుపతి, నాగేశ్వరరావు, నాగు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు సేవలను పునరుద్ధరించాలి

మఠంపల్లి : మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన రఘునాథపాలెంకు కోదాడ ఆర్టీసీ అధికారులు బస్సు సేవలను పునరుద్ధరించాలని పీఏసీఎస్ మండల చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎండీ.అక్బర్‌లు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. కోదాడ డిపోకు చెందిన బస్సు గతంలో హుజూర్‌నగర్, మఠంపల్లిల మీదుగా రఘునాథపాలెం నుంచి గుండ్లపల్లి వరకు నడిచేదన్నారు. గత మూడు నెలలుగా ఆర్టీసీ అధికారులు బస్సు సేవలు నిలిపి వేయడంతో మండల కేంద్రానికి వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్నామని, కావున వెంటనే బస్సును పునరుద్ధరించాలని కోరారు. వారి వెంట సయ్యద్‌నిజామ్, మాజీ ఎంపీటీసీ మేడి సామేలు, నాగుల్‌మీరా, పసుపులేటి జానయ్య, నరసింహారావు తదితరులు ఉన్నారు.

నామవరంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న విద్యుత్ డీఈ వెంకటకృష్ణయ్య

మోతె : మండల పరిధిలోని నామవరం గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల సందర్భంగా అవేంజర్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదివారం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను విద్యుత్ డీఈ నిమ్మ వెంకటకృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడా రంగంలో ముందుండాలని సూచించారు. భారతదేశ భవిష్యత్ క్రీడాకారుల చేతుల్లో ఉందని ఆయన అన్నారు. క్రీడలపై యువకులు శ్రద్ధ పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మోతె ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి, నిమ్మ ప్రభాకర్, గండమళ్ల శ్రీను, నిమ్మ పవన్, లచ్చు మళంల విజయ్, చేగొని శ్రీను, నిమ్మ వేణు, తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నీటితో చెరువులు నింపాలి


నడిగూడెం : కొత్తగూడెం మేజర్ కాల్వ తూము వద్ద నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

నడిగూడెం : నాగార్జునసాగర్ నీటితో మండలంలోని చెరువులను నింపాలని బీజేపీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆదివారం నడిగూడెం మండలంలోని చాకిరాల వద్ద గల కొత్తగూడెం మేజర్ కాలువ తూము వద్ద బీజేపీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులతో చెరువులు, బావుల్లో భూగర్భ జలాలు అడుగంటి తాగునీటి ఎద్దడి ఏర్పడిందన్నారు. దీంతో ప్రజలతో పాటు మూగజీవాలకు కూడా తాగు నీరు దొరక్క అల్లాడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లతీఫ్, శోభారాణి, వీరబాబు, వీరన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి సమస్యను పరిష్కరించాలి

గరిడేపల్లి : చెరువులు, కుంటలను సాగర్ నీటితో నింపి తాగు నీటి సమస్యను పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకుడు ప్రధాని సైదులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు.

సమస్యలకు నిలయం.. స్త్రీశక్తి భవనం


నడిగూడెంలోని స్త్రీశక్తి భవనం


దెబ్బతిన్న మరుగు దొడ్ల పైపులైన్

- నిరుపయోగంగా మరుగుదొడ్లు
- అందుబాటులో లేని ఇంటర్నెట్
- ఇబ్బందులు పడుతున్న సిబ్బంది

నడిగూడెం : మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనం సమస్యలకు నిలయంగా మారింది. దీంతో సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ఎస్సీ స్థలంలో దాదాపు రూ.20 లక్షల వ్యయంతో పదేళ్ల కిందట ఈ భవనం నిర్మించారు. ఈ భవనంలో మండల మహిళా సమాఖ్యతో పాటు, మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయం నిర్వహిస్తున్నారు. కాగా, కార్యాలయంలో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. అదేవిధంగా మెట్ల పైభాగం కప్పు రేకులు దెబ్బతిన్నడంతో చినుకు పడితే చిత్తడిగా మారుతుంది. మరుగుదొడ్ల నుంచి వెళ్లే డ్రెయినేజీ పైపులైన్ పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉంటున్నాయి. కార్యాలయంలో పలు చోట్ల నేలపై బండలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా ఉపాధి హామీ కార్యాలయంలో ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో కంప్యూటర్ ఆపరేటర్‌లు తమ సెల్ ఫోన్‌ల ద్వారా ఇంటర్నెట్ ఉపయోగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కార్యాలయంలో సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించాలని సిబ్బంది కోరుతున్నారు.

ముత్యాలమ్మ దేవాలయంలో మంత్రి పూజలు


పూజలు చేస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేలు, ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి

అర్వపల్లి: మండల పరిధిలోని అడివెంల గ్రామ ఎస్సీ కాలనీలో ముత్యాలమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, డీసీసీబీ మాజీ చైర్మన్ బీరవోలు సోమిరెడ్డి హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో రేఖ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ బోయపల్లి రేఖ, ముదిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీరవోలు విక్రమ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మడ్డి పద్మ, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003- 2004 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి తిపి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. అనంతరం విద్య నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, కె.రంగారెడ్డి, సువర్ణ, హెచ్‌ఎం బట్టు మధు, ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, చిన్నప్ప, శ్రీనివాస్, దశరథ, సుందర్‌రావు, పూర్వ విద్యార్థులు తదితరులు ఉన్నారు.